# బాలల్లో రచనా నైపుణ్యం పెంపొందించాలి

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ




సమావేశంలో మాట్లాడుతున్న అల్లం నారాయణ

**హిమాయత్‌నగర్, డిసెంబర్ 8 :** బాలల్లో రచనా నైపుణ్యం పెంచి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. బాల చెలిమి పిల్లల వికాస పత్రిక, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీల ఆధ్వర్యంలో బాల సాహిత్యం-నా అనుభవాలు-సూచనలు అనే అంశంపై శనివారం రాత్రి హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో బాలచెలిమి ముచ్చట్ల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ రచయిత డాక్టర్ నాళ్లేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, స్ఫూర్తి డైరెక్టర్ కుమారి పద్మిని రంగరాజన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఎం.వేదకుమార్, ప్రతినిధులు రఘు, శ్రీనివాస్, వేలాద్రి, రాజ్‌కుమార్, జ్యోతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్
Sun, 09 December 2018
https://epaper.ntnews.com/c/34754276